# జనరంజక పాలన అందిస్తున్న సీఎం

- సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న కార్యకర్తలు
- పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు, కార్యకర్తలు

దుగ్గొండి, అక్టోబర్ 4: సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. వెంకటాపురం గ్రామంలోని 20 కుటుంబాలు వివిధ పార్టీల నుంచి బుధవారం నర్సంపేటలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు పెద్ది గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఎంతో మంది ఆకర్షితులవుతున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్‌ను గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో గోర్కటి బుచ్చయ్య, గోర్కటి నాగరాజు, సురేశ్, రాజు, సాంబయ్య, అడ్డ సాంబయ్య, శంకర్, చంద్రమౌళి, చేరాలు, శ్రీకాంత్, నాగరాజు, మాతంగి అనిల్, జెరుపోతుల నర్సయ్య, గోర్కటి దిలీప్, మల్లయ్య, దామెర శ్రీను, మంద సాంబయ్య, దామెర సురేశ్‌తోపాటు సుమారు 70 మంది చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కందిపల్లి శంకర్, సీనియర్ నాయకులు ఊరటి రవి, మంద అనిల్, గోర్కటి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.




ఆర్టీసీ బస్సు వద్ద గ్రామస్తులు

## బస్సు పునఃప్రారంభంపై హర్షం

నల్లబెల్లి, అక్టోబర్ 4: కొండాపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు బుధవారం పునఃప్రారంభమైంది. ఈ మేరకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసుకున్నారు. గతంలో ఆర్టీసీ నర్సంపేట డిపో నుంచి కొండాపూర్ గ్రామానికి బస్సు నడిచేది. రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో అధికారులు బస్సును రద్దు చేశారు. ఇటీవల ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నిధులు మంజూరు చేయించడంతో గ్రామానికి తారురోడ్డు వేశారు. అలాగే, గ్రామస్తుల కోరిక మేరకు బస్సును పునరుద్ధరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## పథకాల అమలులో పారదర్శకత పాటించాలి: ఎంపీడీవో

నల్లబెల్లి, అక్టోబర్ 4: ప్రభుత్వ పథకాల అమల్లో అధికారులు పారదర్శకత పాటించాలని ఎంపీడీవో విజయ్‌కుమార్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షించారు. మండలానికి దళితబంధు పథకంలో 150 యూనిట్లు, గృహలక్ష్మి 3044, బతుకమ్మ చీరెలు 29 జీపీలకు 15,060, బీసీ బంధు మొదటి విడుత 42, మైనార్టీ బంధు 27 మందిని పారదర్శకంగా ఎంపిక చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. క్రికెట్ 30, వాలీబాల్ కిట్లు 30, రింగులు 30, డమ్మిల్స్ 30, టీషర్ట్స్ 2200 మంజూరైనట్లు వెల్లడించారు. త్వరలోనే అన్ని జీపీలకు బతుకమ్మ చీరెలు, క్రీడా కిట్లు పంపిణీ చేస్తామన్నారు.

## సదరం క్యాంపును వినియోగించుకోవాలి

ఖానాపురం, అక్టోబర్ 4: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంజీఎం దవాఖానలో నిర్వహించనున్న సదరం క్యాంపును దివ్యాంగులు వినియోగించుకోవాలని ఎంపీడీవో సుమనావాణి ఒక ప్రకటనలో సూచించారు. ఈ నెల 17, 18, 19న ఆర్థో విభాగం, 27న వినికిడి లోపం, 31న మానసిక దివ్యాంగులకు క్యాంపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 30, 31న ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో నేత్ర క్యాంపులు జరుగుతాయని తెలిపారు. సదరం క్యాంపునకు హాజరయ్యే వారు మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.

## రాజేశ్వర్‌రావుపల్లి సర్పంచ్‌కు పితృవియోగం



బాలయ్య(ఫైల్)

నర్సంపేటరూరల్, అక్టోబర్ 4: రాజేశ్వర్‌రావుపల్లి సర్పంచ్ బొజ్జ యువరాజ్ తండ్రి బాలయ్య(71) మంగళవారం రాత్రి మృతి చెందాడు. సర్పంచ్ కుటుంబాన్ని బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, నాయకులు మోతె పద్మనాభరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు ఉన్నారు.

## 'సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి'

నర్సంపేట రూరల్, అక్టోబర్ 4: సమాజాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ వీఎస్ హరిహరన్ సూచించారు. లక్నేపల్లిలోని బిట్స్‌లో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం శ్రమదానం చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, కోశాధికారి వనజారెడ్డి, డీన్ అకాడమిక్ డాక్టర్ నారాయణ, ఏవో సలేంద్రసురేశ్, పవనకుమారి, భానురేఖ పాల్గొన్నారు.

## 'అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి'

నర్సంపేట, అక్టోబర్ 4: అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు వరికెల మురళి కోరారు. నర్సంపేటలో బుధవారం అద్దె బస్సుల యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కట్ల ప్రశాంత్, కార్యదర్శిగా గుర్రపు రమేశ్, కోశాధికారిగా ఎరుకల రాజు, సహాయ కార్యదర్శిగా ఇంద్రయ్య ఎన్నికయ్యారు.



నూతన కార్యవర్గ సభ్యులు

# నిరుపేదల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి



నర్సంపేటరూరల్: చంద్రయ్యపల్లిలో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నర్సంపేటరూరల్/నల్లబెల్లి, అక్టోబర్ 4: నిరుపేదల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని చంద్రయ్యపల్లి సర్పంచ్ బరిగెల లావణ్య, ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గ్రామంలో గృహలక్ష్మి పథకంలో మంజూరైన పలు ఇంటి నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు ముగ్గు పోసి, కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు జర్పుల వీరన్న, ఉపాధ్యక్షుడు బరిగెల నవీన్, ప్రధాన కార్యదర్శి మామిడి ఐలయ్య, మాజీ సర్పంచ్ సముద్రాల సమ్మయ్య, వార్డు సభ్యుడు రాజు, మాజీ ఎంపీటీసీ బీ సునీత-రాజు, నాయకులు పెద్ది తిరుపతిరెడ్డి, బరిగెల కిశోర్‌కుమార్, వీ తిరుపతిరెడ్డి, బీ రాంబాబు పాల్గొన్నారు. నల్లబెల్లి మండలం మామిండ్లవీరయ్యపల్లెలో బీఆర్‌ఎస్ నాయకులు 'గృహలక్ష్మి' ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు గోటుకుల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కిశోర్, ఉపసర్పంచ్ ఇంతల అనంతరెడ్డి, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, పెంతల సాంబయ్య, కుమారస్వామి, ఆర్‌బీఎస్ గ్రామ కోఆర్డినేటర్ ఎరుకల గోవర్ధన్, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, రవి, రాజు, మొగిలి, శంకర్ పాల్గొన్నారు.

# 'వర్గీకరణపై చిత్తశుద్ధి లేని కేంద్ర ప్రభుత్వం'



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రణయదీప్

నర్సంపేట, అక్టోబర్ 4: కేంద్ర ప్రభుత్వానికి ఎస్సీ వర్గీకరణ విషయంలో చిత్తశుద్ధి లేదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కల్లెపెల్లి ప్రణయదీప్‌మాదిగ విమర్శించారు. ఈ నెల 7 నుంచి ప్రారంభమయ్యే మందకృష్ణ మాదిగ పాదయాత్ర, మాదిగల విశ్వరూప పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఇటీవల జరిగిన పార్లమెంటు అత్యవసర సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పెట్టకుండా కేంద్రం మాదిగలను మరోసారి మోసం చేసిందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్, నియోజకవర్గ ఇన్‌చార్జి విజయ్, నాయకులు యాకోబు, బీ నారాయణ, మాదాసి బాబు, కే నిరంజన్, కట్ల అశోక్ పాల్గొన్నారు.

# 'ఎస్‌జీఎఫ్'లో కేబీఎస్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కమలాకర్‌రావు

నల్లబెల్లి, అక్టోబర్ 4: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో కాకతీయ విద్యా సంస్థల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. నర్సంపేటలో ఇటీవల డివిజన్‌స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించారు. రుద్రగూడెంలోని కాకతీయ బ్రిలియంట్ స్టార్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఖోఖో సీనియర్ విభాగంలో పాల్గొని బాలురు, బాలికలు ప్రథమ బహుమతి సాధించారు. వాలీబాల్‌లో బాలురు ప్రథమ స్థానంలో, కబడ్డీలో బాలుర జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం, ఖోఖో బాలికల జూనియర్ విభాగంలో ద్వితీయ స్థానం పొందారు. వీరిని వనప్రేమి అవార్డు గ్రహీత, పాఠశాల కరస్పాండెంట్ మేడవరపు కమలాకర్‌రావు అభినందించారు. డైరెక్టర్లు పొనుగోటి రామారావు, గాదె రాజిరెడ్డి, హెచ్‌ఎం గాదె రణధీర్ పాల్గొన్నారు.

## జీపీ భవనానికి శంకుస్థాపన



భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

నర్సంపేటరూరల్, అక్టోబర్ 4: రామవరం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎంపీపీ మోతె కళావతి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవన్న బుధవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు భవన నిర్మాణ పనులు ప్రారంభించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ శ్రీనివాస్, వార్డు సభ్యులు కిషన్, కుమారస్వామి, సుమలత, సురేశ్, జినుకల చంద్రమౌళి, మోతె పద్మనాభరెడ్డి, ఆవుల విజయ, మత్స్యశాఖ అధ్యక్షుడు జినుకల విజేందర్, గ్రామపెద్దలు కిరణ్, సంపత్, సాంబయ్య, జయకృష్ణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

## 'తపాలా ఉద్యోగులకు పెన్షన్ కల్పించాలి'

నర్సంపేట, అక్టోబర్ 4: తపాలా ఉద్యోగులకు పెన్షన్‌తో కూడిన అన్ని ప్రయోజనాలు కల్పించాలని తపాలా ఉద్యోగుల సంఘం వరంగల్ డివిజన్ అధ్యక్షుడు ఎండీ షాబుద్దీన్ డిమాండ్ చేశారు. నర్సంపేటలో బుధవారం తపాలా ఉద్యోగులు ఒక్కరోజు సమ్మెలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటల పని కల్పించాలని, జీడీఎస్ అందించాలని, తపాలా ఉద్యోగుల కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. కమలేశ్ చంద్ర కమిటీ సిఫారసు అమలు చేయాలన్నారు. సమ్మెలో గ్రామీణ ప్రాంత తపాలా ఉద్యోగులు అశోక్, శ్రీనివాస్, లక్ష్మయ్య, కృష్ణమూర్తి, యాదగిరి, చందర్, రవి, సంపత్‌కుమార్, రత్నాకర్, రాజశేఖర్, కల్పన, అనూష, కృష్ణకిశోర్, యశ్వంత్, పవన్ పాల్గొన్నారు.

## 'ఓపెన్ స్కూల్‌లో చేరాలి'

నెక్కొండ, అక్టోబర్ 4: మధ్యలోనే చదువు మానేసిన వారు ఓపెన్‌స్కూల్‌లో చేరాలని నెక్కొండ జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం వడ్డెబోయిన రమణ సూచించారు. ఈ నెలాఖరు వరకు అడ్మిషన్లు పొందవచ్చని సూచించారు. పదో తరగతి, ఇంటర్‌లో అడ్మిషన్ల కోసం కో ఆర్డినేటర్ వడ్డెబోయిన రమణ, అసిస్టెటెంట్ కో ఆర్డినేటర్స్ ఎ.శ్రీదేవి, ఎం.నర్సయ్యను సంప్రదించాలని సూచించారు. ఈ నెల 16 నుంచి పదో తరగతి, ఇంటర్ సంప్లిమెంటరీ పరీక్షలు ఉన్నాయని, ఫీజు కట్టిన వారు హెచ్‌ఎంలను సంప్రదించాలని కోరారు.

## 'కాచి చల్లార్చిన నీటిని తాగాలి'

నల్లబెల్లి, అక్టోబర్ 4: వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగడం అలవాటు చేసుకోవాలని నల్లబెల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి శ్రుతి సూచించారు. నందిగామలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సాంబమూర్తి, ఏఎన్‌ఎంలు జెస్సీకా, అన్నమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 4: మహేశ్వరంలో ఇటీవల మిషన్ భగీరథ హెల్పర్ బండి మానస పాముకాటుతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని బుధవారం పలువురు నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 25 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాడ్గుల కవిత-నిరంజన్‌రెడ్డి, నాయకులు బొబ్బాల రమణారెడ్డి, ఉప సర్పంచ్ తాళ్లపల్లి జ్యోతి-దేవేందర్, సొసైటీ డైరెక్టర్ బైరి జనార్దన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మధు, ఏపూరి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, తిరుపతి, సంజీవరెడ్డి, బద్రి, కరుణాకర్, స్వామి, సుధాకర్, రాజు, తరుణ్ పాల్గొన్నారు.